చండీ మంత్రము

“ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే”

“ఐం” అనగా సరస్వతి, “హ్రీం” అనగా లక్ష్మి, “క్లీం” అనగా గౌరి.

మహాకాళీ, మహాలక్ష్మీ, మహా సరస్వతీ ల సమిష్టి స్వరూపమైనటువంటి చాముండా దేవతో

“విచ్చే” అనగా రమ్మని వేడుకుంటున్నాము.

చండీ అమ్మవారు మనలోని అహంకారాన్ని నశింపజేస్తుంది.

చండముండులను సంహరించింది.

చండముండులనగా, నాలోని అహంకారము మరియు ఎదుటి మనిషిని గురించి లోకువగా ఆలోచించడం ఈ రెండింటినీ నశింపజేస్తుంది. నేను గొప్ప అనుకోవడం, ఎదుటివాడు చెడ్డ అనుకోవడం రెండింటినీ చండముండుల రుపంలో అమ్మవారు సంహరిస్తుంది.

చండీ సాధనకు రాబోయే ఆశ్వయుజ మాసం చాలా శ్రేష్ఠము.

గురువు ద్వారా నవార్ణ మంత్ర దీక్ష తీసుకోవాలి.

9 రోజులపాటు ఎన్ని అక్షరాలు ఉంటాయో అన్ని లక్షల జపం చేయాలి.

తరువాత,

చండీ యంత్రం లేదా దుర్గా యంత్రానికి యంత్ర పూజ చేయాలి ( యంత్రంలోని దేవతలు? )

చండీ తర్పణాలు చేయాలి (అంగ దేవతలు / చండీ యంత్రంలోనిదేవతలు వివరాన్ని అనుసరించి )

దీని తరువాత, చండీ సప్త శతి పారాయణ అనేది, చండీ ఉపాసనలో ముఖ్యమైన భాగము.

ఆ పారాయణ ఎలా చేయాలి

దుర్గా సప్త శతి / చండీ సప్త శతి

1. పారాయణ విధి
2. శ్రీ చండికా ధ్యానం
3. దేవీ కవచం
4. అర్గళా స్తోత్రం
5. కీలక స్తోత్రం
6. రాత్రి సూక్తం
7. తంత్రోక్త రాక్తి సూక్తం
8. శ్రీ దేవ్యథర్వ శీర్షం
9. సిద్ధ కుంజికా స్తోత్రం
10. శ్రీ చండీ నవార్ణ విధి
11. సప్తశతీ మాలా మంత్రస్య పూర్వన్యాసః

ప్రథమ చరితం

1) ప్రథమోధ్యాయః ( మధుకైటభ వధ)

మధ్యమ చరితం

2) ద్వితీయోధ్యాయః (మహిషాసుర సైన్య వధ )

3) తృతీయోధ్యాయః ( మహిషాసుర వధ )

4) చతుర్థోధ్యాయః ( శక్రాది స్తుతి )

ఉత్తర చరితం

www.srimeru.org

5) పంచమోధ్యాయః ( దేవీ దూత సంవాదం )

6) షష్ఠోధ్యాయః ( ధూమ్రలోచన వధ )

7) సప్తమోధ్యాయః ( చండ ముండ వధ )

8) అష్టమోధ్యాయః ( రక్త బీజ వధ )

9) నవమోధ్యాయః ( నిశుంభ వధ )

10) దశమోధ్యాయః ( శుంభ వధ )

11) ఏకాదశోధ్యాయః ( నారాయణీ స్తుతి )

12) ద్వాదశోధ్యాయః ( భగవతీ వాక్యం )

13) త్రయోదశోధ్యాయః ( సురథవైశ్య వరప్రదానం )

14) సప్తశతీ మాలా మంత్రస్య ఉత్తరన్యాసః ( ఉపసంహారః )

15) దేవీ సూక్తం

16) తంత్రోక్త దేవీ సూక్తం

రహస్యత్రయం

17) ప్రాధానిక రహస్యం

18) వైకృతిక రహస్యం

19) మూర్తి రహస్యం

20) అపరాధ క్షమాపణ స్తోత్రం

ఇది పూర్తి అయిన తరువాత 108 సార్లు నవార్ణ మంత్రం చెప్పాలి.

సిద్ధ కుంజికా స్తోత్రం, అపరాధ క్షమాపణ స్తోత్రం చదవాలి.

www.srimeru.org

ఇంతవరకు చెప్పిన విధానము లఘు విధానము. ఈ విధానములో అందరూ ఉపాసన చేయవచ్చును. ఇది కాకుండా ఇంకా తీక్ష్ణం గా చేసే విధానాల గురించి ఇక్కడ వివరించబడటం లేదు.

దీని వలన ఉపయోగాలు

భార్యా భర్తల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుంది. మనశ్శాంతి లభిస్తుంది.

ఈ సప్తశతిలో చెప్పిన రాక్షస సంహారం అనే విషయాలను తత్వ పరంగా తీసుకుంటే, అహంకారంతో ప్రవర్తించే వ్యక్తుల తత్వాన్ని అమ్మ సంహరిస్తుంది. తద్వారా ఆ వ్యక్తులు మనలను బాదించకుండా అమ్మ అడ్డుకుంటుంది.

అజ్ఞానంతో మనలను తప్పు దారి పట్టించే వారిని ధూమ్రలోచన సంహారం వలె నివారించి, మనలను కాపాడుతుంది.

మనలో కోరికలను రేకెత్తించి, కోరికల వెంట పరుగులు తీయించే వారిని, రక్త బీజ సంహారం వలె నివారించి, మనలను కాపాడుతుంది.

మితిమీరిన అహంకారము, ఎదుటివారిని లోకువగా చూసే స్వభావములను, చండముండ సంహారం వలె నియంత్రించి, మనలను రక్షిస్తుంది.

తనది కానిదానిని ఆశించే తత్వాన్ని, శుంభ నిశుంభ సంహారం వలె నియంత్రించి, మనలను కాపాడుతుంది.

వెరసి, ఇటువంటి రాక్షస గుణాలు కలిగిన వారినందరినీ, పక్కకు తిప్పి, మనలను రక్షిస్తూ ఉంటుంది.

www.srimeru.org

## శ్రీ చండీ దేవతా నిత్య పూజ

1. **గురుధ్యానము**

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.

**గురుర్బ్రహ్మా, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,**

**గురుస్సాక్షాత్ పరబ్రహ్మా, తస్మై ఓం శ్రీ గురవే నమః.**

2. **గణపతి ధ్యానము**

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.

**శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,**

**ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.**

3. **ఆచమనము**

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

**ఐం ఆత్మ తత్వాయ స్వాహా**

**క్లీం విద్యా తత్వాయ స్వాహా**

**సౌః శివ తత్వాయ స్వాహా**

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

**ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా**

4. **ప్రాణాయామము**

www.srimeru.org

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహీ, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.

కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.

ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి.

చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

**5. సంకల్పము**

కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.

**మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, శ్రీ చండీ దేవతాముద్దిశ్య, శ్రీ చండీ దేవతా అనుగ్రహ సిద్ధ్యర్థ్యం, యథా శక్తి, శ్రీ చండీ దేవతా నిత్య పూజాం కరిష్యే.**

పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.

**షోడశోపచారములు**

www.srimeru.org

1. **ధ్యానము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

**“ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయైనమః ధ్యాయామి”** అని చెబుతూ అమ్మవారి చిత్రము పైన అక్షతలు ఉంచవలెను.

2. **ఆవాహనము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

**“ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః ఆవాహయామి”** అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన అక్షతలు ఉంచవలెను.

3. **ఆసనము**

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,

**“ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి”** అని చెబుతూ అమ్మవారి చిత్రము మీద అక్షతలు ఉంచవలెను.

4. **పాద్యము**

అమ్మవారి పాదములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

**“ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః పాద్యం సమర్పయామి”** అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన, పుష్పముతో నీరు చల్లవలెను.

5. **అర్ఘ్యము**

అమ్మవారి హస్తములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,

**“ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః అర్ఘ్యం సమర్పయామి”** అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన పుష్పముతో నీరు చల్లవలెను.

www.srimeru.org

6. **ఆచమనము**

అమ్మవారికి జలము తాగిస్తున్నట్లు భావన చేస్తూ,

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః ఆచమనం సమర్పయామి"** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారి చిత్రమునకు చూపించి, ఆ జలమును మీరు స్వీకరించవలెను.

7. **స్నానము**

అమ్మవారికి స్నానము చేయిస్తున్నట్లు భావన చేస్తూ,

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః స్నపయామి"** అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన, పుష్పముతో, నీరు లేదా పంచామృతమును చల్లుతూ, **"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే,"** అను మంత్రమును 15 సార్లు జపించవలెను.

( పంచామృతము – ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, మరియు చక్కెరల మిశ్రమము)

8. **వస్త్రము**

అమ్మవారికి వస్త్రము సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడి చేతిలోకి పుష్పము లేదా అక్షతలు తీసుకుని

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః వస్త్రం సమర్పయామి / వస్త్రార్థం పుష్పం / అక్షతాన్ సమర్పయామి"** అని చెబుతూ, ఆ పుష్పమును అమ్మవారి చిత్రము పైన ఉంచవలెను.

9. **ఆభరణము**

www.srimeru.org

అమ్మవారికి ఆభరణములు సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడిచేతిలోనికి పుష్పము లేదా అక్షతలు తీసుకుని,

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః ఆభరణార్థే పుష్పం / అక్షతాన్ సమర్పయామి"** అని చెబుతూ ఆ పుష్పము లేదా అక్షతలను అమ్మవారి చిత్రము పైన ఉంచవలెను.

### 10. గంధము

అమ్మవారి మెడకు గంధము పూస్తున్నట్లు భావన చేస్తూ, పుష్పముతో గంధము తీసుకుని,

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః గంధం సమర్పయామి"** అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన గంధము సమర్పించవలెను.

### 11. కుంకుమ

అమ్మవారికి కుంకుమ సమర్పించినట్లు భావన చేస్తూ,

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః కుంకుమం సమర్పయామి"** అని చెబుతూ, అమ్మవారి చిత్రము పైన కుంకుమ సమర్పించవలెను.

ఇక్కడ పువ్వులు లేదా అక్షతలతో అమ్మవారికి పూజ చేయవలెను. పూజలో భాగంగా,

చండీ సప్త శ్లోకీ

చండీ సప్త శతి,

రుద్ర చండీ స్తోత్రము

చండీ ధ్వజ స్తోత్రము

www.srimeru.org

చదువవచ్చును.

## 12. ధూపము

అగరువత్తి వెలిగించి, జ్వాల ఆపివేసి,

**“ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః ధూపమాఘ్రాపయామి”** అని చెబుతూ, అమ్మవారికి ధూపం చూపించవలెను.

## 13. దీపము

దీపమును చేతిలోనికి తీసుకుని, హృదయ స్థానము కంటే పైకి ఉండేటట్లుగా పట్టుకుని,

**“ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః దీపం సమర్పయామి”** అని చెబుతూ, అమ్మవారికి దీపం చూపించవలెను.

## 14. నైవేద్యము

ఒక పళ్లెములో పళ్లు / పక్వాన్నములు (అప్పుడే వండిన పదార్థములు) నైవేద్యముగా ఉంచి, ఆ పళ్లెము చుట్టూ ప్రదక్షిణంగా (ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

**ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్**

**ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం**

తరువాత, **అమృతమస్తు** అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.

తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను

**అమృతో పస్తరణమసి, సత్యంత వర్తేన పరిషించామి** (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

**అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి** (రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)

www.srimeru.org

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః నైవేద్యం సమర్పయామి"** అని చెప్పి, తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు అమ్మవారికి నైవేద్యమును సమర్పించవలెను.

**ఓం ప్రాణాయ స్వాహా**

**ఓం అపానాయ స్వాహా**

**ఓం వ్యానాయ స్వాహా**

**ఓం ఉదానాయ స్వాహా**

**ఓం సమానాయ స్వాహా**

**ఓం బ్రహ్మణే స్వాహా**

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, అమ్మవారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణతో నీటిని తీసుకుని,

**మధ్యే మధ్యే పానీయం సమర్పయామి** అని చెబుతూ, ఉద్ధరిణ లోని నీటిని అమ్మవారికి చూపించి , ఆ జలమును మీరు స్వీకరించవలెను.

- తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా (కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, **అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి** అని చెప్పవలెను.
- అమ్మవారి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ,  **హస్తౌ ప్రక్షాళయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారి కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, **పాదౌ ప్రక్షాళయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

www.srimeru.org

- అమ్మవారికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, **ఆచమనీయం సమర్పయామి** అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

### 15. మంత్ర పుష్పము

పుష్పములు లేదా అక్షతలు చేతిలోనికి తీసుకుని,

**ఓం కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహీ, తన్నో దుర్గిః ప్రచోదయాత్**

**ఓం కుల కుమారి విద్మహే మంత్రకోటి సుధీమహీ, తన్నః కౌళీ ప్రచోదయాత్**

**ఓం త్రిపుర సుందరీ విద్మహే పీఠ కామినీ ధీమహీ, తన్న క్లిన్నే ప్రచోదయాత్**

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః మంత్రపుష్పం సమర్పయామి"** అని చెప్పి తరువాత ఆ పుష్పములు లేదా అక్షతలను స్వామివారి చిత్రముపైన ఉంచవలెను.

### 16. నీరాజనము

హారతి కర్పూరం వెలిగించి అమ్మవారికి చూపిస్తూ క్రింది మంత్రములను చెప్పవలెను.

**"ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః నీరాజనం సమర్పయామి"**

- ఇక్కడ హారతి పాట పాడవచ్చును.
- తరువాత పళ్లెములో ఒక చుక్క నీటిని విడువ వలెను.
- హారతి యొక్క ఉష్ణాన్ని (వేడిని) రెండు చేతులతోటి కళ్లకు అద్దుకుంటూ, "**రక్షాం ధారయామి**" అని చెప్పవలెను.
- చివరిగా, కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని, ఆ అక్షతల పైనుండి సన్నని ధార వలె నీటిని పోయాలి. నీరు మరియు అక్షతలు – మధ్య వేలు మరియు ఉంగరం

www.srimeru.org

వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక పళ్లెం లోకి ప్రవహించాలి. ఇలా చేస్తూ క్రింది మంత్రం చెప్పాలి.

**“మంత్ర హీనం, క్రియా హీనం, భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం పరమేశ్వరా, యత్ పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే. మయా కృత శ్రీ చండీ దేవతా నిత్య పూజా ఫలం సర్వం శ్రీ చండీ దేవతా అర్పణమస్తు.”**

- **ఓం పూర్ణమథః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే**

  **ఓం శాంతిః శాంతిః శాంతిః**

## శ్రీ చండీ లఘు హోమ విధి

( ఈ హోమ విధి, పరశురామ కల్ప సూత్రం ప్రకారం వివరించబడినది)

**1. గురు ధ్యానం**

ఈ శ్లోకం రెండు సార్లు చదవాలి.

**గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**

**గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః**

(లేదా మీకు గురు మంత్రం ఉంటే ఆ గురుమంత్రం రెండు సార్లు చదవాలి)

**2. గణపతి ధ్యానం**

4 సార్లు చదవాలి.

www.srimeru.org

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం,**

**ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే.**

(లేదా గణపతి మంత్రాన్ని 4 సార్లు చదవాలి)

3. **ఆచమనం**

ఉద్ధరిణతో కుడిచేతిలో నీళ్లు పోసుకుని, ఒక్కొక్కసారి

**ఐం ఆత్మ తత్వాయ స్వాహా**

**క్లీం విద్యా తత్వాయ స్వాహా**

**సౌః శివ తత్వాయ స్వాహా**

అని ఇలా మూడు సార్లు ఆచమనం (నీళ్లను పై పెదవికి తగలకుండా తాగడం) చేసి,

**ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా**

అని కొంచెం నీళ్లు కుడి చేతిలో పోసుకుని ఒక పళ్లెం లోకి వదిలిపెట్టాలి.

4. **ప్రాణాయామం**

గాయత్రీ మంత్రము

**ఓం భూర్భువః సువః తత్సవితుర్వరేణ్యం**

**భర్గో దేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్.**

www.srimeru.org

ఎడమ నాసికా రంధ్రాన్ని కుడి ఉంగరం ప్రేలితో మూసి, కుడి నాసికా రంధ్రం ద్వారా గాలిని పీలుస్తూ

గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (పూరకం)

ఇప్పుడు కుడి నాసికను కూడా బొటన ప్రేలితో మూసి గాలిని పూర్తిగా బంధించి

గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మనసులో చదవాలి (కుంభకం)

ఎడమ నాసికా రంధ్రాన్ని తెరిచి గాలిని బయటకు వదులుతూ(కుడి నాసికను మూసే వుంచాలి) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో దవాలి (రేచకం)

బయట గాలిని బంధించి గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (బహిః కుంభకం)

ఇప్పుడు కుడి నాసికా రంధ్రాన్ని కుడి బొటనప్రేలితో మూసి ఎడమ నాసికా రంధ్రం ద్వారా గాలిని పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (పూరకం)

ఇప్పుడు ఎడమ నాసికను కూడా ఉంగరం ప్రేలితో మూసి గాలిని పూర్తిగా బంధించి, గాత్రీ మంత్రాన్ని రెండు సార్లు మనసులో చదవాలి (కుంభకం)

కుడి నాసికా రంధ్రాన్ని తెరిచి గాలిని బయటకు వదులుతూ (ఎడమ నాసికను మూసే ఉంచాలి) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (బహిః కుంభకం)

www.srimeru.org

5. సంకల్పము

అక్షతలు మీ కుడి చేతి పిడికిలిలోకి తీసుకోండి. తరువాత, ఆ కుడి చేతిని ఎడమ అరచేతిపై ఉంచండి. ఈ రెండు చేతులను మీ కుడి తొడపై ఉంచి, ఈ క్రింది విధముగా సంకల్పము చెప్పవలెను.

**మమ ఉపాత్ సమస్త దురిత క్షయ ద్వారా ,శ్రీ చండీ దేవతా ప్రీత్యర్థం లఘు మార్గేన శ్రీ చండీ హోమం కరిష్యే.**


అని చెప్పి, చేతిలో ఉన్న అక్షతలు పళ్లెంలో వదిలిపెట్టాలి.

(బియ్యం, పసుపు, ఒక చుక్క నెయ్యి కలిపి, అక్షతలు తయారు చేసుకోవాలి.)

6. అగ్ని ముఖం

తూర్పు ముఖంగా కూర్చొని, హోమ కుండంలో బియ్యపు పిండి ని వేసి, చతురస్రాకారములో సర్దవలెను.

ఆ చతురస్రములో అగరవత్తు తో కానీ, లేదా దర్భతో కానీ 6 రేఖలను, ఈ క్రింది మంత్రములను వల్లె వేస్తూ, గీయ వలెను.




www.srimeru.org

3 1 2

1. ఓం బ్రహ్మణే నమః

2. ఓం యమాయ నమః


3. ఓం సోమాయ నమః

4. ఓం రుద్రాయ నమః

5. ఓం విష్ణవే నమః

6. ఓం ఇంద్రాయ నమః

9 సమిధలు లేదా ఎండు కొబ్బరి ముక్కలను త్రికోణాకారములో అమర్చవలెను. ఈ చిత్రములో చూపినట్లు (1) కోణము పడమట దిక్కునకు ఉండవలెను. ఆ త్రికోణము మధ్యలో ఒక కర్పూరం బిళ్ల ను ఉంచవలెను.




www.srimeru.org

**యజ్ఞ కర్త**

ఇప్పుడు గాయత్రీ మంత్రము చెపుతూ, కొంచెము కర్పూరము వేరొక పళ్లెములో వెలిగించి, ముఖమునకు సమాంతరముగా ఎత్తి పట్టుకొని, దాని సహాయముతో త్రికోణములోని కర్పూరమును వెలిగించవలెను. మరి కొన్ని సమిధలను వేస్తూ అగ్ని ని తయారు చేయవలెను.

7. **అగ్ని దేవతా ఆవాహన**

మీ కుడి చేతిలో అక్షతలను పట్టుకొని, ఈ క్రింది మంత్రము చెప్పవలెను.

**అగ్నిం దూతమ్ వృణీమహే హోతారం విశ్వ వేదసమ్ । అస్య యజ్ఞస్య సుక్రతుం । రాం రీం రుం రైం రౌం రః రమలవరయూం అగ్ని మండలాయ నమః అగ్నిమ్ ఆవాహయామి**

అగ్ని దేవతకు ఉపచార పూజ

- **అగ్ని దేవతా ప్రీత్యర్థం గంధం సమర్పయామి ( అగ్ని దేవతకు గంధము సమర్పించవలెను.)**

www.srimeru.org

- **అగ్ని దేవతా ప్రీత్యర్థం పుష్పం సమర్పయామి ( అగ్ని దేవతకు పుష్పము సమర్పించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం అక్షతాం సమర్పయామి ( అగ్ని దేవతకు అక్షతలు సమర్పించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం ధూపం ఆఘ్రాపయామి ( అగరువత్తులు వెలిగించి, అగ్ని దేవతకు ధూపము సమర్పించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం దీపం దర్శయామి (అగ్ని దేవతకు దీపమును చూపించవలెను.)**
- **అగ్ని దేవతా ప్రీత్యర్థం నైవేద్యం నివేదయామి**

డ్రై ఫ్రూట్స్ లేదా చక్కెర పలుకులను నైవేద్యం గా సమర్పించవలెను. ( నిత్య పూజలో చెప్పబడిన విధానమును అనుసరించవలెను)

8. **ప్రధాన హోమ దేవత ఆవాహన(ఇక్కడ శ్రీ చండీ)**

**ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే అను చండీ** మంత్రమును వల్లె వేస్తూ, అగ్నిలో అక్షతలు వేసి, శ్రీ చండీ దేవతాం ఆవాహయామి అని చెప్పి,

శ్రీ చండీ దేవతను ఆవాహనం చేయవలెను.

ప్రధాన హోమదేవతకు ఉపచార పూజ (ఇక్కడ చండీ)

www.srimeru.org

- **ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః ఆవాహయామి.(అక్షతలు సమర్పించవలెను.)**
- **ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః గంధం సమర్పయామి.(గంధము సమర్పించవలెను.)**
- **ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః అక్షతాన్ సమర్పయామి.( అక్షతలు సమర్పించవలెను.)**
- **ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః పుష్పం సమర్పయామి. ( పుష్పము సమర్పించవలెను.)**
- **ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః ధూపం సమర్పయామి. ( అగరువత్తులు వెలిగించి, ధూపము సమర్పించవలెను.)**
- **ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమః దీపం సమర్పయామి. ( దీపము చూపించవలెను.)**
- **ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే, శ్రీ చండీ దేవతాయై నమఃనైవేద్యం నివేదయామి.**

( ఒక పళ్లెములో డ్రై ఫ్రూట్స్ లేదా చక్కెర పలుకులు ఉంచి, ప్రదక్షిణంగా నీళ్లను చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

www.srimeru.org

ఓం భూర్భువస్సువః తత్సవితరువరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః

ప్రచోదయాత్, ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువఃస్సువరోం

నైవేద్యం పై ఒక చుక్క నీరు చల్లి, అమృతమస్తు అని అనవలెను. తరువాత

ప్రదక్షిణంగా నీళ్లను నైవేద్యం చుట్టూ చల్లుతూ,

**అమృతోపస్తరణమసి సత్యంత్వర్తేన పరిషించామి (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)**

**అమృతోపస్తరణమసి ఋతంతా త్వర్తేన పరిషించామి ( రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)**

అని చెప్పి,

ముద్రలతో మంత్రాలను చదువుతూ స్వామికి నైవేద్యం సమర్పించవలెను.(అనగా ఇక్కడ హోమగుండంలో వేయవలెను.)

- **ఓం ప్రాణాయ స్వాహా**
- **ఓం అపానాయ స్వాహా**
- **ఓం వ్యానాయ స్వాహా**
- **ఓం ఉదానాయ స్వాహా**
- **ఓం సమానాయ స్వాహా**
- **ఓం బ్రహ్మణే స్వాహా**

www.srimeru.org

అంటూ నైవేద్యం సమర్పించాక, స్వామివారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు

భావన చేస్తూ,

**మధ్యే మధ్యే పానీయం సమర్పయామి**

అని మంత్రము చదువుతూ, ఒక ఉద్ధరిణ శుద్ధోదకం( మంచి నీరు )

సమర్పించవలెను.

తరువాత, నైవేద్యం పెట్టిన పళ్లెము చుట్టూ నీటిని అపసవ్య దిశలో చల్లుతూ,

**అమృతమస్తు అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి** అని

మంత్రము చెప్పవలెను.

**హస్తౌ ప్రక్షాళయామి.**

అని మంత్రము చదువుతూ, స్వామి వారి హస్త కమలములను

కడుగుతున్నట్లు భావన చేస్తూ, ఒక పుష్పముతో వద్ద నీళ్లు చల్ల వలెను.

**పాదౌ ప్రక్షాళయామి.**

అని మంత్రము చదువుతూ, స్వామి వారి పాద పద్మములను కడుగుతున్నట్లు

భావన చేస్తూ, ఒక పుష్పముతో నీళ్లు చల్ల వలెను.

## 9. ఆజ్య సంస్కారం

www.srimeru.org

రెండు దర్భలను కుడి చేతిలో పట్టుకొని పాత్రలో ఉన్నటువంటి నెయ్యిని తాకిస్తూ **ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే** అను మంత్రమును 7 సార్లు చదువవలెను.

తరువాత, ఆ దర్భలను నేతి పాత్ర క్రింద కొసలు ఉత్తర దిశగా ఉండేటట్లు ఉంచాలి.

**10. ప్రధాన హోమము**

గమనికః స్వాహా అన్నపు మాత్రమే నెయ్యి లేదా మరేదైనా ఆహుతిని (పేలాలు, 108 రకాల వన మూలికలు) అగ్నిలో సమర్పించవలెను.

**(1) గురువునకు 2 ఆహుతులు**

**గురు మంత్రము ఉన్నచో గురు మంత్రముతో స్వాహా అని చెప్పి ఆహుతి సమర్పించ వలెను. ఈ విధంగా రెండు ఆహుతులు సమర్పించవలెను. గురు మంత్రము లేనిచో క్రింది మంత్రముతో రెండు ఆహుతులు సమర్పించవలెను.**

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**

**గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః స్వాహా**

**(2) గణపతికి 4 ఆహుతులు**

www.srimeru.org

ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌం గం గణపతయే వరవరద సర్వజనంమే వశ

మానయ స్వాహా స్వాహా

( 4 సార్లు ఈ మంత్రము చెపుతూ, ఆహుతులు సమర్పించవలెను.)

(3) హోమ దేవతకు 108 ఆహుతులు

ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే స్వాహా

(108 సార్లు ఈ మంత్రము చెపుతూ, ఆహుతులు సమర్పించవలెను.)

11. ఉత్తర ముఖం

క్రింది నాలుగు మంత్రములను జపిస్తూ, ఆహుతులు సమర్పించవలెను.

- ఓం భూరగ్నయేచ పృథ్వీయేచ మహతేచ స్వాహా

అగ్నయేచ పృథ్వీయేచ మహతేచ ఇదం న మమ

- ఓం భువో వాయవేచ అంతరిక్షేచ మహతేచ స్వాహా

వాయవేచ అంతరిక్షేచ మహతేచ ఇదం న మమ

- ఓం సువరాదిత్యాయేచ దివ్యేచ మహతేచ స్వాహా

ఆదిత్యాయేచ దివ్యేచ మహతేచ ఇదం న మమ

- ఓం భూర్భువస్సువశ్చంద్రమాయేచ నక్షత్రేభ్యశ్చ దిగ్భ్యశ్చ మహతేచ స్వాహా

చంద్రమాయే నక్షత్రేభ్యో దిగ్భ్యో మహతే ఇదం న మమ

12. పూర్ణాహుతి

www.srimeru.org

12 ఖర్జూరాలు లేదా ఫలము లేదా ఒక ఎండు కొబ్బరికాయ తీసుకుని, 12 సార్లు నెయ్యిని వేసి, ఈ క్రింది మంత్రమును చదువుతూ అగ్నికి సమర్పించవలెను.

**ఇతఃపూర్వం ప్రాణ బుద్ధి దేహ ధర్మ అధికారతః జాగ్రత స్వప్న సుషుప్తి అవస్థాసు మనసా వాచా కర్మణా హస్తాభ్యాం పద్భ్యాం ఉదరేణ శిశ్నా యోన్యా యత్ స్మృతం యదుక్తం యత్కృతం తత్సర్వం బ్రహ్మార్పణం భవతు స్వాహా**

పాత్రలో మిగిలిన నెయ్యిని ఈ క్రింది మంత్రము చదువుతూ అగ్ని దేవతకు సమర్పించవలెను.

**ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే.**

గాయత్రీమంత్రమును జపిస్తూ, 3 సార్లు అగ్ని చుట్టూ ప్రదక్షిణ చేయవలెను. అగ్నిలోనుంచి కొంచం విభూతిని ఒక సమిధ సహాయంతో తీసుకుని, నెయ్యిలో కలిపి, మీ నుదిటి మీద ధరించి, ఇతరులకు కూడా ఇవ్వవలెను.

13. **అగ్ని ఉద్యాపన**

మీ అరచేతులు పైకి చూపుతూ, అగ్నిని చూస్తూ ఈ క్రింది మంత్రాన్ని చదువవలెను. తరువాత, ఆ శక్తిని మీలోకి తీసుకుంటున్నట్లు ముద్రలను చూపిస్తూ మీలోకి తీసుకొనవలెను.

www.srimeru.org

**హృత్పద్మ కర్ణికా మధ్యే శివేన సహ శంకరీ, ప్రవిశత్వం మహాదేవి సర్వ ఆవరణై సహ**

**చిదగ్నిమ్ దేవతాంశ్చ ఆత్మని యథా స్థానం ప్రవేశయామి**

తరువాత చేతులు జోడించి ఈ క్రింది మంత్రమును చెప్పవలెను.

**శోభనార్థే పునరాగమనాయచ.**

క్రింది మంత్రాన్ని పఠిస్తూ, మీ కుడి చేతిలో అక్షతలను తీసుకొని, సన్నని ప్రవాహంలా నీరు పోయాలి. నీరు మరియు అక్షతలు , మధ్య మరియు ఉంగరాల వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక ప్లేట్ లోకి ప్రవహించాలి.

**మంత్రహీనం క్రియా హీనం భక్తి హీనం శ్రద్ధా హీనం ద్రవ్య హీనం పరమేశ్వరీ, యత్పూజితం మయా దేవీ పరిపూర్ణం తదస్తుతే**

**అనయా మయాకృత ఏతత్ హోమఫలేన, శ్రీ చండీ దేవతా సంపూర్ణ అనుగ్రహ సిద్ధ్యర్థం, సర్వం, శ్రీ చండీ దేవతా అర్పణమస్తు.**

**ఓం తత్సత్.**

www.srimeru.org